# విద్యుత్ కష్టాలకు చెక్..
# మహాలక్ష్మి నగర్‌లో 'ప్రజాబాట'






## ● ప్రజల చెంతకే
## అధికారులు.. ఫిర్యాదుల వెల్లువ

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు),జనవరి8:**

వినియోగదారుల విద్యుత్ సమస్యలను పరిష్కరించి, మెరుగైన సేవలందించడమే లక్ష్యంగా బోడూప్పల్ విద్యుత్ సెక్షన్ పరిధిలోని మహాలక్ష్మి నగర్, బొల్లిగూడెం ప్రాంతాల్లో శుక్రవారం 'ప్రజాబాట' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఏడీఈ రవీందర్, బోడూప్పల్ ఏఈ ఎన్ వేణుగోపాల్ ఇతర విద్యుత్ శాఖ సిబ్బంది హాజరై ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఏడీఈ రవీందర్ వినియోగదారులతో మాట్లాడుతూ..ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించడం మా బాధ్యత అని ఆయన అన్నారు. బిల్లుల్లో ఏవైనా తేడాలు ఉన్నా లో-వోల్టేజీ సమస్య తలెత్తినా వెంటనే మా దృష్టికి తీసుకురావాలి అని కోరారు. పెండింగ్‌లో ఉన్న కొత్త కనెక్షన్ల ప్రక్రియను వేగవంతం చేస్తామని వేలాడుతున్న విద్యుత్ తీగలను సరిచేసి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. గత కొంతకాలంగా మీటర్ల మార్పు కోసం ఎదురుచూస్తున్న పలువురు వినియోగదారుల సమస్యలపై ఆయన తక్షణమే స్పందించారు. సంబంధిత లైన్ మెన్లకు ఆదేశాలు జారీ చేస్తూ వారం రోజుల్లోగా అన్ని సమస్యలను కొలిక్కి తీసుకురావాలని సూచించారు. అధికారులు తమ ప్రాంతానికే వచ్చి సమస్యలను అడగడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిబ్బందితో పాటు మహాలక్ష్మి నగర్ కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ విన్నపాలను అధికారులకు అందజేశారు.